www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 13 నవంబర్ 2025

సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - జగ్గంపేట

నియోజకవర్గంలోని 20 మందికి మంజూరైన రూ.20.56 లక్షల విలువ చేసే సిఎం సహాయనిధి చెక్కులను టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ లబ్ధిదారులకు అందజేశారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనారోగ్యం కారణంతో ప్రయివేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి ఖర్చులను సిఎం సహాయనిధిగా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఆత్మ ఛైర్మన్ పైడిపాల సూరిబాబు, నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, అడబాల వెంకటేశ్వరరావు, అడబాల భాస్కరరావు, జీను మణిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన ఆధునీకరణ

- ఉమ్మడి జిల్లాలో 1,390 చెరువులు
- చెరువులపై 1.03 లక్షల ఆయకట్టు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో చెరువుల ఆధునీకరణ అటకెక్కింది. తాజాగా వర్షాలు పుష్కలంగా కురిసినప్పటికీ నీటి నిల్వలు అందని ద్రాక్షలా మారాయి. కొన్ని దశాబ్ధాలుగా పూడికతీత, ఆధునీకరణ వంటివి చేపట్టకపోవడంతో సామర్థ్యం క్రమ క్రమంగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో చెరువులపై ఆధారపడి సాగు చేస్తున్న ఉమ్మడి జిల్లాలోని ఆయకట్టు రైతులకు ఏటా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో నీటి పారుదల శాఖ అధికారుల గణాంకాల ప్రకారం 1,390 చెరువులు ఉన్నాయి. ఈ చెరువులకు 13,133 మిలియన్ క్యూబెక్ ఫీట్‌ల నీటి నిల్వ సామర్థ్యం ఉండాలి. ఈ చెరువుల కింద 1,03,554 ఎకరాల ఆయకట్టు సాగులో ఉంది. జిల్లాలోని పలు గ్రామాల్లో చెరువులే ఆదరవు. పంటల సాగుతో పాటు తాగునీరు తదితర అవసరాలకు చెరువులు ఉపయోగపడుతున్నాయి. గ్రామాల్లో వేలాది ఎకరాలు చెరువులపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. సాదారణంగా చెరువుల్లోకి వివిధ ప్రాజెక్టులు, కాలువల నుంచి సాగునీరు నింపుతారు. ఈ పర్యాయం ఆ అవసరం లేకుండా వర్షాలతోనే చెరువులు నిండినట్లు రైతులు చెబుతున్నారు. కొన్నేళ్లుగా చెరువుల పూడికతీత లేకపోవటం, కొన్ని చోట్ల చెరువుల్లో కొంత భాగం ఆక్రమణకు గురవటంతో నీటి నిల్వ సామర్థ్యం 60 శాతానికి మించటంలేదు.

మెట్ట ప్రాంతంలో చెరువులే కీలకం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి ఆయకట్టు మినహా మిగిలిన మెట్ట ప్రాంతాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చడంలో చెరువులు కీలక భూమిక పోషిస్తున్నాయి. భూగర్భజలాల, పశువుల నీటి అవసరాలు, గ్రామీణ జీవన విధానం వంటి అనేక రంగాలకు చెరువులు ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. కాలక్రమేణా చెరువులు సిల్టుతో నిండిపోవడం, అడ్డంకులు ఏర్పడటం, పక్క భూముల ఆక్రమణలు వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని పరిష్కరించి చెరువుల ఆధునికీకరణ అవసరం ఏర్పడింది. చెరువుల శుద్ధి, సిల్ట్ తొలగింపు, చెరువుల్లో పేరుకుపోయిన మట్టి, ఇసుక, చెత్త తొలగింపు పనులు చేపట్టాల్సి ఉంది. చెరువుల రక్షణకు చెరువు గట్లలను బలపరిచడం, కాంక్రీట్ గట్లు లేదా రాతి గట్లు నిర్మించడం, చెరువు చుట్టూ చెట్లు నాటడం, వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు చెరువులకు వర్షపు నీరు చేరే ఛానల్స్ పునరుద్ధరించడం. రహదారుల నీరు చెరువులోకి సురక్షితంగా చేరే విధంగా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలి. ఆ దిశగా పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవటంతో అనేక చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయి.

తూర్పు గోదావరి జిల్లాలో గోపాలపురం మండలం భీమోలులో పెద్ద చెరువు

ఆధునికతకు ఆమడ దూరంలో

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ చెరువుల రక్షణకు అధికార యంత్రాంగం తీసుకొంటున్న చర్యలు నామమాత్రమేనని క్షేత్రస్థాయి పరిస్థితులు దర్పణం పడుతున్నాయి. చెరువుల రక్షణకు ప్రతి చెరువునూ మ్యాప్ చేసి ప్రభుత్వ డేటాబేస్‌లో నమోదు చేయాలి. ఆక్రమణలు గుర్తించి తొలగించేందుకు డిజిటల్ రికార్డులు ఉపయోగించే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు లేవు. ఆధునిక పరికరాలు, డ్రోన్ల సాయంతో చెరువుల పర్యవేక్షణ చేపట్టాల్సి ఉంది. నీటి స్థాయి, కాలుష్యం స్థాయి కొలిచే సెన్సర్ల ఏర్పాటు, స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు, ముఖ్యంగా ఈ పనుల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాల్సి ఉంది. పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి పనుల నాణ్యత తనిఖీ చేపట్టాలి. చెరువుల చుట్టూ పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్, రసాయన వ్యర్థాలు చెరువులో పడకుండా కట్టడి చేయాల్సి ఉంది. చెరువుల చుట్టూ బయోడైవర్సిటీ జోన్‌లు ఏర్పాటు చేయటంతో సాగు నీటి లభ్యత పెరుగుతుంది. భూగర్భ జలాలు పునరుద్ధరించబడతాయి. పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుంది. గ్రామీణ ప్రజల ఆదాయం, జీవన ప్రమాణాలు మెరుగు పడతాయి.

చెరువుల ఆధునికీకరణ నివేదిక పూర్తి

జిల్లాలో 31 చెరువులు ట్రిబుల్ ఆర్ పథకంలో ఆధునీకరించేందుకు నివేదికను రూపొందించాము. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీరుకు అందజశాము. ఈ ఆధునీకరణకు రూ.21 కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర స్థాయిలో కమిటీ అనుమతి లభిస్తే కేంద్ర స్థాయిలోనూ అనుమతి లభిస్తుంది. అనుమతి ఆపై నిధుల కేటాయింపు ప్రక్రియల అనంతరం చెరువుల ఆధునీకరణ చేపడతాము.

- కె.గోపీనాథ్, జలవనరులు, నీటిపారుదల శాఖ జిల్లా అధికారి.

జిల్లా పేరు	చెరువులు	సాగు విస్తీర్ణం
తూర్పు గోదావరి	826	5,2918 (ఎ)
అంబేద్కర్ కోనసీమ	29	933 (ఎ)
కాకినాడ	535	4,9723 (ఎ)

డిపిఒకు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు అజయ్‌కుమార్

'పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలి'

ప్రజాశక్తి - కాకినాడ

గ్రామపంచాయతీ కార్మికులందరికీ పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయాన్ని తక్షణం అమలు చేయాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి వర్గం అజయ్ కుమార్, టి.రాజా డిమాండ్ చేశారు. బుధవారం డిపిఒ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో, కాకినాడ రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీల్లో పని చేసే కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ అమలు కావడం లేదన్నారు. పారిశుధ్య విభాగంలో చాలీచాలని జీతాలు, నెలల తరబడి బకాయి వేతనాలతో కార్మికులు పని చేస్తున్నారన్నారు. కనీసం పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయాన్ని కల్పించడం లేదన్నారు. జిఒ నంబర్ 132 ప్రకారం దహన సంస్కారాల ఖర్చులకు రూ.15 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లు రూ.21 వేలకు జీతం పెంచాలని డిమాండ్ చేశారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని డిపిఒ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పెంకే వీరభద్రరావు, సిఐటియు నాయకులు వాసంశెట్టి చంద్రరావు పెంకె నాగేంద్ర, గొర్ల శ్రీను, సూరిబాబు, మోర్త అప్పారావు, రమేష్, కాదా నూకరాజు పాల్గొన్నారు.

20న చలో కలెక్టరేట్‌కు పిలుపు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఈ నెల 20న భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని, సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీలు ఇచ్చిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక పెడచెవిన పెట్టాయని విమర్శించారు. తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్ క్లైములు విడుదల చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ఈ నెల 20న ధర్నాకు జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శీరం సత్తిబాబు, బి.రాంబాబు, బి.గోవింద్, ఆర్.రమణ, కె.లోవ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఎఒ వి.జోగిరాజు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ధాన్యంను కొనుగోలు చేస్తామన్నారు. గత నెల 22వ తేదీ నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. సొసైటీల పర్యవేక్షణలో ఆర్ఎస్‌కె సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరకు లోబడి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పంట నమోదు చేసుకుని ఈ-కెవైసి పూర్తయిన రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆర్ఎస్‌కె టెక్నికల్ సిబ్బంది ధాన్యం కల్లాల వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలిస్తారని, తేమ 17 శాతం నిర్దిష్టంగా ఉండేలా రైతులు తమ ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టి ఉంచుకోవాలని ఆయన సూచించారు.

గృహప్రవేశాలను ప్రారంభించిన ఎంపీ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడ గ్రామంలో పిఎం ఆవాస్ యోజన పథకంలో పూర్తయిన గృహాలను ఎంపి ఉదయ్ శ్రీనివాస్ ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి, మాజీ ఎంఎల్ఎ పెండెం దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గహ స్థలం ఉన్న ప్రజలు పిఎం ఆవాస్ యోజన పథకంలో గహాలు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ రూ.380 కోట్లతో పనులు పూర్తి చేశారని తెలిపారు. మండల వ్యాప్తంగా 99 గృహాలు పూర్తయ్యాయని, కొత్తగా నియోజకవర్గంలో 793, పట్టణంలో 110 గృహాలు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరితగతిన గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామ్‌కుమార్, ఎంపిడిఒ ఎన్.సెలట్ రాజు, హౌసింగ్ డిఇ శ్రీనివాస్, ఎఇలు రాజేశ్వరి, రవీంద్ర, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, గంగ, ఈశ్వరుడు, జయకృష్ణ, సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ఆర్డర్ కాపీని అందిస్తున్న ఎంపి

జీవన ఎరువుల వాడకంపై దృష్టి

ప్రజాశక్తి - సామర్లకోట

రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడే జీవన ఎరువులు వినియోగంపై దృష్టి చారించాలని వ్యవసాయ శాఖ ఎడి దుర్గాలక్ష్మి సూచించారు. బుధవారం మండలంలోని ఉండూరులోని ఆర్ఎస్‌కెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా అనే ద్రవరూప జీవన ఎరువు కోసం వివరించారు. ఈ బ్యాక్టీరియా భూమిలో లభ్యం కాని పొటాషియంను కరిగించి మొక్కకు అందిస్తుందని, మొక్క ఎదుగుదలకు అవసరమైన హార్మోన్లను అందిస్తుందని తెలిపారు. పశువుల ఎరువు లేదా సేంద్రియ ఎరువుతో కలిపి విత్తనం నాటే సమయంలో లేదా నాటిన వారం రోజులలోపు పొలంలో చల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎఒ మురళీధర్, ఎఇఒ శాంతికమల, రూప, వ్యవసాయ సిబ్బంది భవిత, జాయ్, రమణ, గ్రామ నాయకులు కొప్పిరెడ్డి వీరస్వామి, ఉండూరు సొసైటీ ప్రెసిడెంట్ బత్సల వెంకటరమణమూర్తి, సలాది తాతాజీ, కొప్పిరెడ్డి రమేష్, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దుర్గాలక్ష్మి

వైద్య విద్య ప్రయివేటీకరణపై వైసిపి నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి అధిష్టానం ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం వైసిపి శ్రేణులు నిరసన ర్యాలీలు నిర్వహించారు. తక్షణమే వైద్య విద్య ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కోటనందూరు మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఎస్.అన్నవరం నుంచి తుని తహశీల్దార్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తామంటే సహించేది లేదన్నారు. జగన్ పాలల్లో ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తన అనుచరులకు కారు చౌకగా అమ్ముకునేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుని రూరల్, తుని పట్టణం కోటనందూరు, తొండంగి మండలాలకు చెందిన వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **పిఠాపురం** వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వంగా గీత ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. పాడా ఎపిడీ వసంతమాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **జగ్గంపేట** వైసిపి నియోజక వర్గ కో-ఆర్డినేటర్ తోట నరసింహం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. తహశీల్దార్ జెవిఆర్.రమేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్య ప్రయివేటీకరణ తగద న్నారు. ఈ కార్యక్రమంలో రాజపూడి ఎంపిటిసి నంగన నాని, పార్టీ నాయకులు తోట రాంజీ, గుడాల శ్యామెల్, రామకుర్తి శ్రీరామ చంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ భానుకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వైసిపి చేపట్టిన నిరసన ర్యాలీకి సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు, డి.క్రాంతికుమార్, గరగపాటి పెంటయ్య, రొంగల వీర్రాజు, సిరపరపు శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఎంపిపి పెంకే సత్యవతి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కాకినాడ** మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, కూడా మాజీ ఛైర్మన్ రాగిరెడ్డి చంద్రకళదీప్తి, మాజీ మేయర్ పశువులేటి వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రత్తిపాడు** నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి అంగూరి లక్ష్మీశివకుమారి, జడ్‌పిటిసిలు బెహరా రాజరాజేశ్వరి, గొల్లు దివానం, ఎంపిపి గోళ్ళ క్రాంతి సుధాకర్, నాయకులు బెహరా దొరబాబు, ఒమ్మి రఘురాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తునిలో జరిగిన నిరసనలో మాట్లాడుతున్న దాడిశెట్టి రాజా

కాకినాడ అర్బన్‌లో జరిగిన నిరసనలో ద్వారంపూడి

పిఠాపురంలో జరిగిన నిరసనలో నినదిస్తున్న వంగా గీత

జగ్గంపేటలో వినతిపత్రం ఇస్తున్న తోట నరసింహం

పెద్దాపురంలో జరిగిన నిరసనలో నినదిస్తున్న దొరబాబు

ప్రత్తిపాడులో జరిగిన నిరసనలో గిరిబాబు

కార్టూ'నిజం'

100కు రోబోటిక్ మోకాళ్ల శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని దేవాలయం వీధిలోని సిద్ధార్థ హాస్పిటల్లో ఆధునిక టెక్నాలజీతో రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు 100కు చేరాయని ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ముత్తా ఆదిత్యకృష్ణ అన్నారు. బుధవారం సిద్ధార్థ హాస్పిటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషో రోబోటిక్ సహాయంతో చేసే మోకాలి మార్పిడితో అత్యంత కచ్చితత్వంతో ఇంప్లాంట్సును అమర్చామన్నారు. ప్రపంచ స్థాయి రోబోటిక్ మోకాలి మార్పిడి సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. మోకాలి మార్పిడి తర్వాత నడిచేటప్పుడు తక్కువ నొప్పితో సహజమైన అనుభవం కలుగుతుందన్నారు. ఒకసారి మోకాలి మార్పిడి చేస్తే 20 ఏళ్ళు వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. మారిన జీవనశైలితో ఆరోగ్యం పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. మారిన జీవనశైలి, ఆరోగ్యం పట్ల ప్రజల అవగాహన పెరగడం వలన చిన్న వయసులోనే మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అవసరం పెరుగుతుందని అన్నారు. రోజువారీ కార్యక్రమాలు, వ్యాయామాలు ఎలాంటి నొప్పి లేకుండా చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చక్కని పరిష్కారమని అన్నారు. వచ్చే రెండు నెలలపాటు స్పెషల్ ప్యాకేజీ ఏర్పాటు చేశామని రెండు రూ.2 లక్షలకే రోబోటిక్ మోకాలి మార్పిడి శాస్త్ర చికిత్సలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఉభయ గోదావరి జిల్లాల్లో 2 వేలకు పైగా మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు, 100పైగా రోబోటిక్‌తో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను చేయడం జరిగిందన్నారు.

వివరాలను వెల్లడిస్తున్న డాక్టర్ ఆదిత్యకృష్ణ

స్వాధీనం చేసుకున్న కవర్లను చూపిస్తున్న కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి

నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో మున్సిపల్ అధికారులు, సానిటరీ సెక్రటరీలు, పర్యావరణ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో 200 కేజీల నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, పాలిథిన్ సంచులు స్వాధీనం చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిని అమ్ముతున్న వ్యాపారుల నుంచి రూ.18,500 జరిమానాగా వసూలు చేసామన్నారు. మున్సిపల్ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం కొనసాగుతుందన్నారు. నిరంతరాయంగా ఈ తనిఖీలు కొనసాగిస్తామని అన్నారు. గుడ్డ సంచులు ఉపయోగించేలా వర్తకులు వినియోగదారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం అభివృద్ధిపై సూచనలకు వినతి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

పెట్టుబడులు ఆకర్షించేందుకు దేశ విదేశాల నుంచి విశాఖపట్నం వస్తున్న ప్రతినిధులతో చర్చించడానికి సలహాలు సూచనలు ఇవ్వాలని తూర్పు గోదావరి డెల్టా ఛైర్మన్ మొరాలశెట్టి సునీల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈనెల 14, 15 తేదీలలో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు ఆహ్వానం వచ్చిందన్నారు. నియోజకవర్గంలో ఉన్న హైవే వెసులుబాటు, ఎస్ఇజెడ్ భూముల లభ్యత, సింగిల్ విండో అనుమతులు, సముద్ర తీరపు పర్యాటక రంగ అభివృద్ధి, చేనేత వస్త్రాలు, వంటి వనరులు నియోజకవర్గంలో ఉన్నాయని, ఆయా రంగాలకు సంబంధించి పెట్టుబడులను ఆహ్వానించేందుకు 9515366262 నెంబర్‌కు మెసేజ్ రూపంలో సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు.

స్క్వాష్ పోటీలకు పలువురి ఎంపిక

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక బాదం మాధవరావు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి స్క్వాష్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల హెచ్ఎం జి శ్యామ్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడలో జరిగిన అంతర జిల్లాల స్క్వాష్ పోటీలలో పాఠశాలకు చెందిన బి.వెన్నెల, ఎం.తేజస్విని, జి.మహాలక్ష్మి విశేష ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. డిసెంబర్ 8, 9 తేదీలలో మధ్యప్రదేశ్‌లోనూ, వచ్చే ఏడాది 3 నుంచి 8వ తేదీ వరకూ ఢిల్లీలో జరిగే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపికైన బాలికలను డివైఇఒ కెవివి.సత్యనారాయణ, ఎంఇఒలు శ్యామ్‌బాబు, నారాయణదాస్, ఎస్ఎంసి ఛైర్మన్ విజయలక్ష్మి, పీడీ కె.మంగాయమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

గంజాయి తరలిస్తున్న నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ

గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పి బిందుమాధవ్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. జగ్గంపేట మండలం రామవరం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీల్లో భాగంగా గూడ్స్ వాహనంలో గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్ చెందిన మహమ్మద్ షాహిద్(36) రోహిత్ శర్మ(21)లను అదుపులోకి తీసుకుని గంజాయిని రవాణా చేస్తున్న వాహనాన్ని, 213.28 కేజీల గంజాయిని, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ సుమారు రూ.10,66,400 ఉంటుందన్నారు. గంజాయిని పట్టుకోవడంలో కృషి చేసిన డిఎస్‌పి శ్రీహరిరాజు, సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. అలాగే బంగారం చోరీ కేసులో ముగ్గురు పాత నేరస్తులను అరెస్టు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. గండేపల్లి మండలం తాళ్ళూరు హనీ ధాబా వద్ద భోజనానికి దిగిన సమయంలో ఆగి ఉన్న బస్సులో సుమారు రూ.60 లక్షలు విలువైన 624 గ్రాముల బంగారంతో ఉన్న బాగ్ చోరీకి గురి అయింది. ఈ కేసులో విజయనగరంకు చెందిన ముగ్గురు పాత ముద్దాయిలు టి.నరసింహ, పి. తేజ, మహిందర్‌లను అరెస్ట్ చేసి వారి నుంచి చోరీకి గురియైన 624 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌బి డిఎస్‌పి కెవివి.సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు, సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్‌ఐలు రఘునాధరావు, శివ నాగబాబు, సతీష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని ఎల్లమెల్లి గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికుల వివరాలు మేరకు.. కె.నాయకంపల్లి నుంచి ఎల్లమెల్లి వెళ్తున్న పాలు వ్యాను ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఎల్లమెల్లి గ్రామానికి చెందిన మామిడిపాక ఈశ్వర్‌కల్యాణ్ తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని రాజమహేంద్రవరంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

ఆరికిరేవుల సమీపంలో బుధవారం ఆటోను బైకు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. రాజమహేంద్రవరం రూరల్ పిడింగొయ్యి ప్రాంతానికి చెందిన దేవగుప్తాపు వెంకటరమణ (50) బైకుపై కొవ్వూరు వైపు నుంచి తాళ్లపూడి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో మృతి చెందాడు. బైకుపై ఉన్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడినట్టు పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెదపూడి

ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం మండలంలోని కరకుదురు జడ్‌పిహెచ్ఎస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.అశ్విని విద్యార్థుల లక్ష్యసాధనకు క్రమశిక్షణ, చిత్తశుద్ధి అవసరమని వివరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరు పట్టు సాధించాలని సూచించారు. ఏ ఉద్యోగాలకు ఏ విధమైన మార్గాలు ఎంచుకోవాలో వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని పులిమేరు గ్రామంలో బుధవారం ఎపి రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.సతీష్, గుడాల నారాయణరావు, బీడీల నాగేశ్వరరావు, భూషణం, శివాజీ, తుంగపల్లి సూజం, దాకే మరిడమ్మ పాల్గొన్నారు.

పలువురికి నవీన్ పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని పలువురుని టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ బుధవారం పరామర్శించారు. మురారి గ్రామానికి చెందిన జాస్తి ధర్మారావు, సింగరంపాలెం గ్రామానికి చెందిన బోళ్ల పుల్లయ్య ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలోనే జ్యోతుల నవీన్ ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పర్యటనలో మండల టిడిపి అధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, నాయకులు చింతమనేని చంటిబాబు, ఉండవల్లి బుల్లియ్య, గద్దె అబ్బన్న, కంటే వసంతరావు, పోతుల బుల్లియ్య, జాస్తి రాధాకృష్ణ, దాసరి ధనయ్య, చంద్రరావు, దొరబాబు, పాలకుర్తి కృష్ణ పాల్గొన్నారు..

ఆకట్టుకున్న బాలల వేషధారణలు

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం చిల్లంగి అంగన్‌వాడీ కేంద్రం వద్ద బుధవారం నిర్వహించిన బాలల దినోత్సవ వేషధారణలు ఆకట్టుకున్నాయి. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులు జవహర్ లాల్ నెహ్రూ, భరతమాత, రాణి రుద్రమదేవి, రాముడు వేషధారణలు వేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎం.పూర్ణిమ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులకు ఐసిడిఎస్ సంరక్షణలో ఉండే పిల్లలను దత్తత ఇచ్చే కార్యక్రమం నవంబర్ మాసంలో జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే బాలల హక్కుల గురించి వివరించారు. అనంతరం తల్లులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ అవిశ్వాస తీర్మానంపై హైడ్రామా

-మున్సిపాలిటీ వద్ద ఉద్రిక్తత
-కోర్టు ఆదేశాలతో సమావేశం రద్దు
-ఆగ్రహించిన వైసిపి కౌన్సిలర్లు

కమిషనర్ నిలదీస్తున్న వైసిపి మహిళ కౌన్సిలర్లు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక మున్సిపాలిటీ వద్ద చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణపై అవిశ్వాస తీర్మాన ప్రత్యేక సమావేశంలో హైడ్రామా నెలకొంది. వైసిపి కౌన్సిలర్లు 20 మంది కలెక్టర్‌కు ఇచ్చిన అవిశ్వాసం నోటీసు మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమావేశాన్ని ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు అధ్యక్షతన నిర్వహించేలా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య అవిశ్వాసం తీర్మానం సమావేశానికి హాజరుకావాలని వైసిపి కౌన్సిలర్లకు నోటీసులు పంపించారు. అయితే మంగళవారం రాత్రి అవిశ్వాస తీర్మాన సమావేశం రద్దు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో సమావేశం కోసం వచ్చిన వైసిపి కౌన్సిలర్లను కౌన్సిల్ హాల్‌లోకి వెళ్ళనివ్వకుండా పోలీసులు అడ్డగించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు మున్సిపల్ వైస్ ఛైర్మన్లు ఊబా జాన్ మోజెస్, గోకిన సునేత్రదేవి, ఇతర కౌన్సిలర్లు కౌన్సిల్ హాల్‌లోకి పోలీసులను తప్పించుకొని దూసుకొచ్చారు. అరగంట సమయం తరువాత కమిషనర్ కోర్టు ఉత్తర్వుల కారణంగా ఆర్‌డిఒ సమావేశాన్ని రద్దు చేశారని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని నోటీసు బోర్డులో ఉంచినట్లు వివరించారు. ఈ సందర్భంగా సుమారు గంటన్నర పాటు సమావేశం నిర్వహణపై కమిషనర్‌తో వైసిపి కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. కోర్టు ఆదేశాలు ఉంటే తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని కమిషనర్‌ను నిలదీశారు. కాగా ఈ సమావేశానికి వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు తల్లి దవులూరి పార్వతి హాజరయ్యారు. అనంతరం కౌన్సిలర్ల డిమాండ్ మేరకు కమిషనర్ ఆర్‌డిఒ జారీ చేసిన ఉత్వర్వుల కాపీలను వారికి అందజేశారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే వాయిదా

అధికారుల నిర్లక్ష్యంతోనే అవిశ్వాస తీర్మానంపై సమావేశం వాయిదా పడుతుందని వైస్ ఛైర్మన్ ఊబా జాన్‌మోజస్ అన్నారు. సమావేశానికి నోటీసులు ఇచ్చిన కమిషనర్ హైకోర్టు ఉత్తర్వులకు సంబంధించిన సమాచారం మాత్రం ఇవ్వలేదని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కౌన్సిల్ సభ్యులు అందరూ మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ రాత్రి ఆలస్యంగా నోటీసులు రావడం జరిగిందని, ఆర్‌డిఒ పరిధిలో ఉండటంతో సభ్యులకు సమాచారం అందచేయడం ఆలస్యమైందన్నారు. సిఐ ఎ.కృష్ణభగవాన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

డిటికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ఆర్‌టిసి సర్వీసులను పెంచాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా ఆర్‌టిసి బస్సుల సంఖ్యను పెంచాలని సిపిఎం నాయకులు కోరారు. బుధవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌కు సిపిఎం బృందం వినతిపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యా సంస్థలకు వెళ్లే విద్యార్థులు సైతం ఇక్కట్లకు లోనౌతున్నారని తెలిపారు. రిక్వెస్ట్ స్టాపుల్లో తప్పనిసరిగా బస్సులు ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, సిరపరపు శ్రీనివాస్, గరగపాటి పెంటయ్య, హనుమంతు, రొంగల వీర్రాజు, కూనిరెడ్డి అప్పన్న, రొంగల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

పిఠాపురం రోడ్డులోని ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు సంఘ కాపరి రెవరెండ్ బివి.రాజు, సంఘ అధ్యక్షులు బిఎస్.వందనం తెలిపారు. పిఠాపురం సిఎంసి ఆసుపత్రి సహకారంతో స్థానిక ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండవ గంటల వరకు వైద్య శిబిరం జరుగుతుందన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారోత్సవాలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ప్రారంభించిన అనంతరం సభ జరుగుతుందన్నారు. 15న పుస్తక ప్రదర్శన, 16న కవి సమ్మేళన సభ, 17న గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ, 18న విద్యార్థులకు వివిధ పోటీలు, 19న మహిళా దినోత్సవ సభ, 20న ముగింపు సభ ఉంటుందన్నారు. ముగింపు సభలో విజేతలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ వందేళ్ల సభ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మధు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ ఏడాది డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ వందేళ్ల సభను నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అణగారిన వర్గాల హక్కులను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ బాధ్యతను పక్కన పెట్టి కార్పొరేట్ వర్గాలకే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మోదీ అధికారం లోకి వచ్చిన తర్వాత దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మత వైషమ్యాలను రెచ్చగొడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఇడి, విజిలెన్స్ సంస్థలను మోఢీ ప్రభుత్వం తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్షాలను అణిచివేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే సిపిఐ వందేళ్ల ఊభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జనగణనలో కులగణన చేపట్టి, బిసిలకు స్థానిక సంస్థలలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నది సిపిఐ డిమాండ్ అని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలను కాపాడేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం జరిగే నవంబర్ 18 ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా జయప్రదం చేయలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు తోకల ప్రసాద్, పప్పు ఆదినారాయణ, ఎ.భవాని, సత్యనారాయణ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

టిడిపి కమిటీలు క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్ఎస్.వర్మ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కల్యాణ మండపంలో వర్మ అధ్యక్షతన నియోజకవర్గం, పట్టణ, మండల, క్లస్టర్స్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, అసెంబ్లీ, మండల టౌన్ అనుభంద కమిటీల సభ్యులు,వార్డు, గ్రామాల కమిటీల సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో, అంకితభావంతో పార్టీ ప్రతిష్టను పెంచేలా అన్ని కమిటీలు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేయిస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

ఐక్యతను పెంచేందుకు దోహదం

ప్రజాశక్తి - శంఖవరం

ప్రజల మధ్య ఐక్యత పెంచేందుకు వన సమారాధన కార్యక్రమాలు దోహదం చేస్తాయని ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. బుధవారం అన్నవరం గ్రామంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన బండారు ముత్యాలరావు సోదరులు ఆధ్వర్యంలో వన భోజనాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐవి.రోహిత్, ఇఒ వీర సుబ్బారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధనలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సత్యప్రభ

చిరు ధాన్యాల ఉత్పత్తిపై అవగాహన

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం యర్రంపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ, జిల్లా వనరుల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, వాటి ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ముత్యాల దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎడిఎ జి.శ్రీనివాస్, పెద్దాపురం డిఆర్‌సి ఎడిఎ గిరి మాలకొండయ్య పాల్గొని చిరుధాన్యాలు వాడటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ డి.సంజయ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి జె.లక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి ఇ.చంద్రమౌళి, టిడిపి గ్రామ అధ్యక్షుడు ముత్యాల భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సామా భగవాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పులవర్తి బిఎస్ఎన్.మూర్తి అధ్యక్షతన మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు సామా భగవాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో అధ్యక్షునిగా భగవాన్, కార్యదర్శిగా కూర్మదాస్ మనికృష్ణ, కోశాధికారిగా అత్తులూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా దత్తాత్రేయ మూర్తి, గోకవరపు సుభాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భగవాన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, యువత ప్రోత్సాహం, పేద విద్యార్థుల సహాయం చేయడం లక్ష్యంగా పని చేస్తామన్నారు. అనంతరం ఆర్యవైశ్య సభ్యులకు కార్తీక వన సమాధాన సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు.

ఉద్యోగాలకు ఎంపికైన ఆదర్శ్ విద్యార్థులు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన క్యాంపెస్ ఇంటర్వ్యూలలో ఆదర్శ్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌కు చెందిన సూర్య టెక్ సొల్యూషన్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల టిపిఒ టి.ప్రేమ్‌బాస్కో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ అనురాధ, డైరెక్టర్ అఖిలేష్, ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, డాక్టర్ వైవిఎస్.రాజశేఖర్ అభినందించారు.

విద్యార్థినులకు సైకిల్స్ పంపిణీ

ప్రజాశక్తి - కరప

స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాల ప్లస్ టూ విద్యార్థినులకు కరప గ్రామానికి చెందిన విజయవాడలో డిఎస్‌పిగా విధులు నిర్వర్తిస్తున్న ఉడతా బంగార్రాజు సైకిళ్లు పంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన తల్లి ఉడత అచ్చయమ్మ జ్ఞాపకార్థం దూర ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థినులకు 10 సైకిళ్లను అందించినట్లు తెలిపారు. ఇదే పాఠశాలలో చదువుకొని ఇంతటి స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. చదువు పట్ల దృష్టి సారించి భవిషత్తులో మంచి స్థాయికి వెళ్లాలని విద్యార్థునులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి పిఎసిఎస్ ఆవరణలో మల్లేపల్లి సొసైటీ అధ్యక్షులు దిడ్డి వెంకటరాజు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని టిడిపి మండల అధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ అంజు కంటి ఆసుపత్రి, డాక్టర్ తేజ పర్యవేక్షణలోఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ సింగులూరు వీర్రాజు, సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మన పెద్దాపురం ఫేస్‌బుక్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ ప్రతి బుధవారం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు దాతల ఆర్థిక సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుత్తల నాగలక్ష్మి, నవీన్ నాని, ఆనంద్, వడ్డి సత్యనారాయణ, రాఘవులు, సతీష్, నాగలక్ష్మి, జి.ఉమాశేఖర్, కె.లక్ష్మిరత్నం పాల్గొన్నారు.

44 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి - పిఠాపురం

ఖరీఫ్ సాగులో ఉత్పత్తి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా 44 దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి.స్వాతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం మండలంలో 23, గొల్లప్రోలు 8, యు.కొత్తపల్లి 13 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కేంద్రంలో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతులు కనీస మద్దతు ధర తక్కువ కాకుండా తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే దగ్గరలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

గాయపడిన వారికి జెడ్‌పిటిసి పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడలో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్లరేవుకు చెందిన పుప్పాల లక్ష్మీనారాయణ భార్య, కుమారుడిని జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ బుధవారం పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి అవసరమైన ఎ పాజిటివ్ రక్తాన్ని రోటరీ బ్లడ్ బ్యాంక్ ద్వారా సమకూర్చినట్లు సాగర్ తెలిపారు.

వ్యవసాయ శాఖ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న సత్యభాస్కర్

వ్యవసాయ శాఖ కార్యదర్శిని కలిసిన మాజేటి

ప్రజాశక్తి - యానాం

యానాం బ్లాక్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడు మాజేటి సత్యభాస్కర్ పుదుచ్చేరి ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శి, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ చౌదరి మొహమ్మద్ యాసిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన పలు విషయాలు చర్చించినట్లు ఆయన తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లను, ఎరువులు, పెస్టిసైడ్స్, విత్తనాలు, నిల్వ ఉంచేందుకు గోడౌన్లు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. వ్యాపార లైసెన్సుల జారీలో జాప్యం జరుగుతుందని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. చౌదరి మొహమ్మద్ యాసిన్ సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే ఎఫ్‌పిఒ అధ్యక్షులు, పుదుచ్చేరి వ్యవసాయ శాఖ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ జయ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ శివ సుబ్రహ్మణ్యంలను కలిసి రైతుల అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. బుధవారం మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో ఆమె పర్యటించారు. దారపల్లి నుంచి కె.మిర్తివాడకు వెళ్లే రహదారి నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణానికి రూ.2.80 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఈ రహదారిని నిర్మిస్తున్నట్లు చెపా్ఱ్రు. గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, కొమ్ముల కన్నబాబు, ఇళ్ల అప్పారావు, నిమ్మల అప్పారావు, చక్కపల్లి మందీశ్వరరావు, చీకట్ల నాని పాల్గొన్నారు.

కోటి సంతకాలను సేకరిస్తున్న సర్పంచ్ అప్పలరాజు

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

వైద్య విద్య ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం మండలంలోని ఎర్రవరంలో సర్పంచ్ బిశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలను ప్రారంభించారని అన్నారు. ఆ కళాశాలలను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. తక్షణమే ప్రయివేటీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుల్లంపూడి గంగాధర్, బుద్ద నానాజీ, నీరుకొండ అర్జునరావు, బర్రె బాబురావు, బిసి.ప్రసాద్, పెద్దుల నానాజీ, బాలాజీ పాల్గొన్నారు.

NOTICE

Under the instructions of my client i.e., The Branch Manager, **TATA Capital Limited,** 1st Floor, Sri Deepthi Towers, Main Road, Kakinada - 533001, I hereby issue to the following notice to the public in general.
1) **Velugula Srinu,** S/o. Velugula (Late) Raghava, Resident of G.Medapadu Village, Samalkot Mandal approached my client for availing loan on his property for an extent of 142.1 sq.yds of Vacant site in S.No.436/1 situated at G.Medapadu Village and Gram panchayat, Samalkota Mandal covered by his Registered Settlement Deed Dt:24-06-2025 Vide Doc No.4960/2025 in the Office of SRO Samalkot.
2) My client verified the documents and is willing to sanction loan to Velugula Srinu on his property covered by the above deed.
3) If anybody got any attachments, injunctions or objects for sanction of loan on the property covered under the above Registered Settlement Deed to Velugula Srinu, they may raise their objections and inform either to my client or the below mentioned address in writing within seven days from the date of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction the loan.
VAKKALANKA SATYANARAYANA MURTY
Advocate, D.No.7-9-29, Sambamurthy Street, Ramaraopeta, KAKINADA. Cell: 9849012112

డాక్యుమెంట్స్ పోయినవి

కారింకి పద్మ, భర్త : వెంకట్రాజు, సూరాపురం, తూర్పు గోదావరి జిల్లా అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నాకు చెందిన తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, తాడిమళ్ల గ్రామం, సర్వే నెం.1007-1, ఎ.0.4400 విస్తీర్ణం గల మెట్ట భూమి **తేది.27-01-1995 నాటి దస్తావేజు నెం.1649/1995, ది.05-11-2025వ తేదిన** జిరాక్స్ తీయించుట కొరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని సూరాపురం ఇంటి నుండి నిడదవోలు సెంటర్‌కు వెళ్ళు మార్గముమధ్యలో పోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. కనుక ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చవలిసిందిగా కోరుచున్నాను.
కారింకి పద్మ, భర్త : వెంకట్రాజు,
సూరాపురం, తూర్పు గోదావరి జిల్లా
సెల్ : 9581457248

NOTICE

Under the instructions of my client i.e., The Branch Manager, **TATA Capital Limited,** 1st Floor, Sri Deepthi Towers, Main Road, Kakinada - 533001, I hereby issue to the following notice to the public in general.
1) **Dadala Bala Nageswarrao,** S/o. Dadala Chinna Govindu, Resident of Bandanapudi village, Kajuluru Mandal approached my client for availing loan on his property for an extent of 112.77 sq.yds of site in S.No.8-1 situated at Bandanapudi Village, Kajuluru Mandal, covered by his Registered Settlement Deed Dt:14-08-2025 Vide Doc No.5624/2025 in the office of SRO Tallarevu.
2) My client verified the documents and is willing to sanction loan to Dadala Bala Nageswarrao on his property covered by the above deed.
3) If anybody got any attachments, injunctions or objects for sanction of loan on the property covered under the above Registered Settlement Deed to Dadala Bala Nageswarrao, they may raise their objections and inform either to my client or the below mentioned address in writing within seven days from the date of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction the loan.
VAKKALANKA SATYANARAYANA MURTY
Advocate, D.No.7-9-29, Sambamurthy Street, Ramaraopeta, KAKINADA. Cell: 9849012112

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అనపర్తి
E.P. 22/2024 in O.S. 101/2019
Between:
Sathi Gangi Reddy, S/o. Govinda Reddy, age 65 years, Cultivation and Business, D.No. 13-1-121, Anaparthi - Kothuru Village of Anaparthi Mandal, E.G.Dt., ***...DHr/ Plaintiff***
AND
Pandiri Srinivasu, S/o. Appa Rao, age 43 years, Business, D.No. 6-137, Komaripalem Village of Biccavolu Mandal, E.G.Dt., ***...JDr/ Defendant***
పై నెంబరు E.P. లో జె.డి.ఆర్/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-11-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అనపర్తి **వి.బాబు భాస్కరరావు**
12-11-2025 అడ్వకేట్, అనపర్తి

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అనపర్తి
E.P. 5/2025 in O.S. 245/2022
Between:
Tetali Veerreddy, S/o. Venkata Reddy, age 44 yrs, R/o. D.No. 7-19/1, Anaparthi Village and Mandal, E.G.Dt., ***...DHr/ Plaintiff***
AND
Goluguri Subba Reddy, S/o. Satyanarayana Reddy, age 34 yrs, R/o. D.No. 1-121, Kummari Veedhi, Mahendrawada Village, Anaparthi Mandal, E.G.Dt., ***...JDr/ Defendant***
పై నెంబరు E.P. లో జె.డి.ఆర్/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-11-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అనపర్తి **వి.బాబు భాస్కరరావు**
12-11-2025 అడ్వకేట్, అనపర్తి

CHANGE OF NAME

I, **AMBATI SRINIVAS RAO** (Old Name), S/o. Panduranga Rao, D.No. 8-121, Sunnam Bhathi Veedhi, Dowlaiswaram, Rajahmundry Rural, E.G.Dist., A.P., Pin: 533101, I have changed my name from **AMBATI SRINIVASU** (New Name). Here after my name is known as **AMBATI SRINIVASU** (New Name).

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IANo.779/2024 in IANo.780/2024
IANo.781/2024 in IANo.782/2024
OSNo.1/2022
Between:-
పినిశెట్టి రామకృష్ణ **...పిటీషనరు**
మరియు
శిష్టా వెంకట సుబ్రహ్మణ్యం వగైరాలు **...ప్రతివాద్లు**
R 3. శిష్టా వెంకట రమణ, భర్త లేటు వెంకట సత్య రంగారావు, హిందూ, గృహణి, వయస్సు 65సం॥లు, డోర్‌నెం.17-21-26/24, సాయి దుర్గా టవర్స్, ఉండ్రాజవరం రోడ్డు, తణుకు.
R 4. శిష్టా స్రవంతి D/o. లేటు వెంకట సత్య రంగారావు, వయస్సు 43సం॥లు, హిందూ,-do-do-
R 4. శిష్టా ప్రవల్లిక D/o. లేటు వెంకట సత్య రంగారావు, వయస్సు 38సం॥లు, హిందూ,-do-do-
ఈ నెంబరు దావాలో 3,4,5 రెస్పాండెంట్లుకు నోటీసులు అమలు నిమిత్తం శ్రీ కోర్టు వారు ద్వారాను, పోస్టల్ ద్వారాను పలు పర్యాయములు పంపించగా అమలు జరగనందున సదరు 3,4,5 రెస్పాండెంట్లుకు నోటీసులు అమలు నిమిత్తం **ది.20-11-2025** తేదిని శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం **గం॥10.30 ని॥లకు** హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
అడపా వెంకట సత్య ప్రసాద్
అడ్వకేట్
అమలాపురం అమలాపురం
ది.10-11-2025 సెల్.9666776789

మహారాజశ్రీ కాకినాడ 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.803/2025
Between:
ఫెడరల్ బ్యాంక్, కాకినాడ ...వాది
మరియు
తాడోజు శ్రీనివాస రావు ...ప్రతివాది
ప్రకటన
TO,
తాడోజు శ్రీనివాసరావు,
తండ్రి-సత్యనారాయణ, డో.నెం.5-2-37/2, మాదిరెడ్డి వీధి, సూర్యారావుపేట, కాకినాడ, కాకినాడ జిల్లా - 533001.
పై నెంబరు కేసులో పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం చివరిసారిగా **ది.28-11-2025 సం॥ తేదీ** నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో మీరు స్వయంగా గాని మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో హాజరు కావలెను. లేని యెడల నదరు తీర్పు మీ వరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
మర్ల నరసింహారావు,
వాది తరుపున న్యాయవాది
డో.నెం. 1-9-7, శ్రీరామ్ నగర్,
కాకినాడ - 533003. సెల్: 9848277373